ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను
కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, దోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.
96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి



## జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాల వద్ద
# పటిష్ట బందోబస్తు

**- జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు**

**- మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర**

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 12. (ప్రజాజ్యోతి)

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపారు.లెక్కింపు కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తుతో పాటు క్యూ.ఆర్.టి డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ మరియు స్ట్రైకింగ్ ఫోర్స్ టీములను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.


ఫలితాల వెల్లడి అనంతరం శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు ఏర్పాటు చేయడం మరియు బాణసంచా కాల్చడంపై పూర్తి నిషేధం అని ఎస్పీ స్పష్టం చేశారు. ఒకవేళ ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి పొంది, వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఇంకా అమలులోనే ఉన్నందున, గెలిచిన అభ్యర్థులు మరియు వారి అనుచరులు సంయమనం పాటించాలని, ప్రజలందరూ ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరిస్తూ జిల్లాలో శాంతి సామరస్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



ఓట్ల లెక్కింపునకు హాజరు అయ్యే అభ్యర్థులు, ఏజెంట్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటల్స్, పేలుడు కారణం అయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు మరియు తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఓట్ల లెక్కింపుకు అన్ని
# ఏర్పాట్లు పూర్తి.
## కలెక్టర్ ఇలా త్రిపాఠి

బోధన్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)
నిజామాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో జరగనున్న ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయ సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను శుక్రవారం కలెక్టర్ సందర్శించి, కౌంటింగ్ ప్రక్రియపై కీలక సూచనలు చేశారు. అనంతరం బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్‌లో ఓట్ల లెక్కింపుకు చేసిన ఏర్పాట్లు, కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ భావోద్వేగాలతో ముడిపడి ఉండటంతో, అత్యంత జాగ్రత్తతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కౌంటింగ్ సిబ్బందికి హితవు పలికారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ పూర్తి పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాల్‌లో రిటర్నింగ్ అధికారి మినహా ఇతరులకు సెల్‌ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఒక్కో టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, సహాయక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఉదయం 7 గంటల లోపు ఎంట్రీ పాస్‌లు, గుర్తింపు కార్డులతో కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు



## ఓట్ల లెక్కింపుకు
# అంతా సిద్ధం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 12. (ప్రజాజ్యోతి)
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రం లోని ఎస్పి కార్యాలయం లోని ఏఎంసి గోడౌన్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఏఎస్పి చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహాన్ లతో కలసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి, బాన్సువాడ , బిచ్కుంద లలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించారు.నాలుగు మున్సిపాలిటీలలో కౌంటింగ్ సిబ్బంది 89 మంది సూపర్వైజర్లు, 178 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించడం జరిగిందని, కామారెడ్డి ఎన్నికల కౌంటింగ్ కొరకు సిబ్బంది 38 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 114 మంది కౌంటింగ్ సహాయకులు, వార్డులు 49 రెండు రౌండ్లు మొదటి రౌండ్ లో 32, రెండవ రౌండ్ లో 17 లెక్కింపు ఉంటుందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు.అంతకుముందు కౌంటింగ్ సిబ్బంది కి శిక్షణ తరగతులు నిర్వహించి మాస్టర్ ట్రైనర్ల తో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో ఆర్డీవో వీణ, తహసీల్దార్లు, సిపిఓ, పాల్గొన్నారు.



# మహారాష్ట్రకు తెలంగాణ ఇసుక భారీగా తరలింపు

**రెచ్చి పోతున్న మహారాష్ట్ర ఇసుక మాఫియాదారులు**
**కొడిచెర్ల, సిరిపూరు, పోతంగల్ మంజీరా సరిహద్దు ప్రాంతం నుంచి మహారాష్ట్రకు**
**జోరుగా ఇసుక తరలింపు**
**ప్రతిరోజు రాత్రి అయిందంటే**
**ఇసుక భారీగా తరలింపు**
**గురువారం సాయంత్రం ఏడు గంటలకు స్టార్ట్ అయిన అక్రమ ఇసుక మహారాష్ట్రకు తరలింపు**
**ప్రస్తుతం స్టార్ట్ అయిన ఇసుక తరలింపు మహారాష్ట్రకు రేపటి ఉదయం శుక్రవారం ఉదయం వరకు తరలిపోతూ ఉంటుంది**

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కోడిచెర్ల, 331 ప్రభుత్వ మంజీరా సరిహద్దు ప్రాంతం తో పాటు, పోతంగల్ మంజీరా సరిహద్దు ప్రాంతం సిర్పూర్ మంజీరా సరిహద్దు ప్రాంతం కామారెడ్డి జిల్లా నుంచి ప్రతిరోజు రాత్రి అయిందంటే ఇసుక మద్నూరు, డోంగ్లి ,టాక్లి, మిర్జాపూర్ , దెగ్లూరు తోపాటు మహారాష్ట్రకు అదే విధంగా బీదర్ కర్ణాటక కూడా ఇసుక భారీగా తరలిపోతుంది, గురువారం సాయంత్రం ఏడు గంటలకు స్టార్ట్ అయిన ఈ ఇసుక తరలింపు శుక్రవారం మరుసటి రోజు ఉదయం వరకు తరలిపోతూ ఉంటుంది, గత ఐదు రోజుల క్రితం ఇసుక మాఫియా దారులు తమ వాహనాల ద్వారా కొడిచెర్ల శివారు ప్రాంతంలో ఓ రైతు యొక్క పంట పొలాలను ధ్వంసం చేసి, రౌడీయిజం చేస్తూ ఇసుకను మహారాష్ట్ర కు తరలించడం జరిగిందని, అడ్డుపడితే కత్తులతో బెదిరింపులు చేశారని ఈ ధాటికి భయపడి సదురు రైతు పరారీ అయినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి.



కొంతమంది ఇంటలిజెన్స్ ద్వారా ఎస్బి ద్వారా ఈ సమాచారం చర్యల కోసం ఇచ్చినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ మంజీర సరిహద్దు ప్రాంతంలో ఉన్న తెల్ల ఇసుకకు మహారాష్ట్రలో ,కర్ణాటకలో భారీ డిమాండ్ ఉంటుంది .అందుకే కర్ణాటక, మహారాష్ట్ర ఇసుక మాఫియా దారులు తెలంగాణ తెల్ల ఇసుకపై ఆధారపడి ఉంటారు. తెలంగాణ ఇస్కా పక్క రాష్ట్రాల్లో బంగారం లాగా కొలుస్తారు, అందుకే ప్రతిరోజు రాత్రి అయిందంటే మహారాష్ట్ర ఇసుక మాఫియాదారులు ఇసుకను ప్రత్యేక వాహనాలా ద్వారా తరలిస్తారు అడ్డు వచ్చిన వారిపై కత్తులతో దాడులు చేయడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినాయి పోలీస్ స్టేషన్లో కూడా కేసులు నమోదైన పరిస్థితులు ఉన్నాయని ఇప్పటికైనా వీటిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా స్థాయి అధికారులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. మహారాష్ట్ర ఇసుక మాఫియాదారులకు తెలంగాణ రాష్ట్రంలోని మంజీరా సరిహద్దు ప్రాంతా గ్రామాల్లో ఉన్న కొంతమంది ఇసుక మాఫియా దారులు సపోర్టు చేయడం వల్లనే మామూలు తీసుకుంటూ జెసిబిల ద్వారా నింపుతూ ఇసుక మాఫియాకు తెర లేపుతున్నారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు.
గురువారం సాయంత్రం ఇసుక తరలిస్తున్న వైనం చిత్రాలు ఇలా ఉన్నాయి .ఇప్పటికైనా దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బెట్టింగ్ బాబా పాత బాలకృష్ణ ఇసుక దొంగ ద్రోణవలి సతీష్ ఖబర్దార్

**టిఆర్ఎస్ పార్టీకి చెందిన బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ ఎల్లారెడ్డి నియోజకవర్గం కు చెందిన అంజాద్ ఖాన్ కు రుద్రూర్ లో జరిగిన రాస్తారోకోలో ఏమి పని**
**ఇందూరి చంద్రశేఖర్ ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి**
**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ తో మూడు గంటలు ఏ మీటింగ్ జరిపారు. లోపాయి కారకంగా ఎన్ని డబ్బులు పంచారు ఇందూరి చంద్రశేఖర్ సమాధానం చెప్పాలి**
**ఇందూరి చంద్రశేఖర్ ఏ పార్టీలో ఉన్నారో ఎవరితో పని చేస్తున్నారో సమాధానం చెప్పాలి**

బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి

బెట్టింగ్ బాబా పాత బాలకృష్ణ ఇసుక దొంగలు ద్రోణవల్లి సతీష్ ఖబర్దార్ అని వర్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విధంగా మాట్లాడడం జరిగింది రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పై అనుచిత వాక్యాలు చేసిన రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. బెట్టింగ్ బాబా పాత బాలకృష్ణ, ఇసుక దొంగ ద్రోణవల్లి సతీష్ లకు ఖబర్దార్



అని హెచ్చరించడం జరిగింది.బీఆర్ఎస్ పార్టీ కి చెందిన బీర్కూర్ సర్పంచ్ ధర్మ తేజ, ఎల్ల రెడ్డి నియోజకవర్గానికి చెందిన అంజద్ ఖాన్ కి రుద్రూర్ లో చేసిన రాస్తారోకోలో ఎందుకు పాల్గొన్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల. బీఆర్ఎస్ నాయకుడు ఎలమంచిలి శ్రీనివాస్ తో మీరు 3 గంటలు ఏమి మాట్లాడారో మీ లోపాయికారి ఒప్పందం ఏంటో ఎవరెవరికి ఎంత డబ్బులు పంపారో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చంద్రశేఖర్ సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. మీరు ఏ పార్టీలో ఉన్నారో ఎవరితో పని చేస్తున్నారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి విరుద్ధంగా మున్సిపాలిటీ ఎలక్షన్లో టిఆర్ఎస్ నేతలతో చేతులు కలిపిన చంద్రశేఖర్ అని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వర్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ కలిసి ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఇందూర్ శేఖర్ నీ వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.
ఈ ప్రెస్ మీట్ లో ఏఎంసీ చైర్మెన్ సురేష్ బాబా,వర్ని సర్పంచ్ రవి, వకీల్ ఫారం సర్పంచ్ శ్రీనివాస్ , పాత వర్ని సర్పంచ్ ఆనంద్, నెహ్రూ నగర్ సర్పంచ్ శ్రీను, మాజీ జెడ్పీటీసీ రంజ్యా నాయక్, మాజీ ప్యాక్స్ చైర్మెన్ లు నేమాని విర్రాజు, సాయి బాబు, దశరథ్, గంగారాం ,మాజీ సర్పంచ్ రాజు,సీనియర్ నాయకులు అబ్దుల్ భారీ, గోవర్ధన్, మారుతి, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణ రెడ్డి , యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నేమాని రఘు పాత వర్ని ఉప సర్పంచ్ లు బాబు, లడ్డూ యూత్ నాయకులు శివకుమార్, నిఖిల్ తదితరులుపాల్గొన్నారు..

## చిన్న వాల్గోట్‌లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



నిజామాబాదు రూరల్: ఫిబ్రవరి, 12 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ దడివే గణేష్, ఉపసర్పంచ్ రోండ్ల గోవర్ధన్ రెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యేకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న భూపతిరెడ్డి ఆయురారోగ్యాలతో నిండిన నూరేళ్లు జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరిపారు.

## యువత భవిష్యత్తును బుగ్గి చేస్తున్న గంజాయి

**మత్తు కోరల్లో చిక్కుకుంటున్న రేపటి పౌరులు**

**ఇందల్వాయి, ఫిబ్రవరి 11**

క్షణికానందం కోసం అలవాటు జీవితాంతం తీరని కష్టం పెరుగుతున్న నేర ప్రవృత్తి చిన్న భిన్నమవుతున్నా కుటుంబాలు నేటి ఆధునిక కాలంలో సాంకేతికతో దూసుకుపోవాల్సిన యువత మత్తు పదార్థాల వైపు మల్లుతుంది. ముఖ్యంగా గంజాయి వాడకం పట్టణాల నుండి మారుమూల గ్రామాల వరకు మహమ్మారిలా విస్తరిస్తుంది. సరదాగా మొదలై వ్యసనంగా మారి చివరకు జీవితాలని చిదిమేస్తుంది. ఈ సందర్భంగా పదిహేను నుండి 25 ఏళ్ల లోపు వయసు గల వారిపై గంజాయి ప్రభావం తీవ్రంగా ఉంటుంది.ఇది ఆలోచన శక్తిని నశింప చేసి వారిని మొద్దు బారెలా చేస్తుంది. ఉన్నత చదువులు చదవాల్సిన విద్యార్థులు గంజాయి మత్తులో పడి కాలేజీలకు దుమ్మా కొడుతున్నారు. పరీక్షల్లో విఫలమవడం క్రమశిక్షణ తప్పడం వల్ల వారి బంగారు భవిష్యత్తు అంధకారం అవుతుంది. గంజాయి కొనేందుకు డబ్బులు లేక యువత చైన్ స్నాచింగ్ దొంగతనాలు వంటి దారుణాలకు ఒడిగడుతున్నారు. జైలు పాలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఒకరు గంజాయి కి బానిసలు అయితే ఆ ఇల్లంతా నరకప్రాయం అవుతుంది. తల్లిదండ్రుల మాట వినకపోవడం ఇంట్లో గొడవలు పడటం వల్ల కుటుంబ బంధాలు తెగిపోతున్నాయి. తమ బిడ్డలు బాగుపడతారని ఆశపడ్డ తల్లిదండ్రులకు ఆవేదన మిగులుతుంది.



యువతకు ఇందల్వాయి ఎస్ ఐ సందీప్ గారి సందేశం.

యువత గంజాయిని కేవలం సరదాగా భావిస్తున్నారని కానీ అది కలిగించే నష్టం చాలా ఎక్కువ అని ఆలోచన శక్తి తగ్గుతుందని జ్ఞాపకశక్తి మందగిస్తుందని అన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండండి ఒత్తిడిని అధిగమించడానికి వ్యసనాల వైపు కాకుండా క్రీడలు లేదా సృజనాత్మక పనుల వైపు దృష్టి పెట్టండి మీ చుట్టుపక్కల ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిసే భయం లేకుండా 100 కి సమాచారం ఇవ్వండి.

## పన్ను వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలి డీఎల్పిఓ.

రెంజల్, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గురువారం రోజున డిఎల్పిఓ నాగరాజు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ నాగరాజు మాట్లాడుతూ పన్ను వసూలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని, గ్రామ సమస్యలు డ్రైనేజీ, విద్యుత్, శానిటేషన్, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేశారు. అనంతరం సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా గ్రామపంచాయతీ కార్యాలయానికి విచ్చేసినటువంటి డీఎల్పిఓ నాగరాజుకు సర్పంచ్ సుహాసినినితిన్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, వార్డ్ మెంబర్, ఆసియా బేగం,మంగుత్, తదితరులు పాల్గొన్నారు..



# జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్

## - 2025 (2వ ఎడిషన్) ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 12. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.. ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, పిడి మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాగృతిని బలోపేతం చేసేందుకు గ్రామా స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తాం

## -నాగిరెడ్డిపేట్ జాగృతి మండల అధ్యక్షుడు సుభాన్ రెడ్డి

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి):**

తెలంగాణ జాగృతిని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు త్వరలో నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామా కమిటీలు ఏర్పాటు చేస్తామని నాగిరెడ్డిపేట్ తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు సుభాన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి,సామాజిక తెలంగాణ సాధన,మరియు నియోజకవర్గాల స్థాయిలో సమస్యలపై తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని,గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను చూపిస్తామని,గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలకు ఆయన కోరారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కవిత సామాజిక తెలంగాణ సాధన దిశగా మొదటి అడుగు వేశారని,త్వరలో కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం నాగిరెడ్డిపేట్ మండల జాగృతి అధ్యక్షుడిగా ఎన్నికైన సుభాన్ రెడ్డిని జాగృతి నాయకులు శు



భాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల తెలంగాణ జాగృతి మైనారిటీ ప్రెసిడెంట్ జాకిర్,ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎల్లమొల్ల శ్రీను,మండల్ జనరల్ సెక్రటరీ ఖలీల్,గోపాల్ పెట్ గ్రామా అధ్యక్షడు సిద్దిరాములు,నాయకులు బాగారెడ్డి,మల్లారెడ్డి,సుదర్శన్ మహిళా అధ్యక్షురాలు మేకల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తాళాలు వేసిన ఇండ్లపై దొంగల నిఘ

## బృందావన్ కాలనీలో రాత్రి దొంగల బీభత్సం

## 16 తులాల బంగారం చోరీ

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12**

తాళాలు వేసిన ఇళ్లపై దొంగల నిఘ. తాజాగా తాళం వేసిన ఇంట్లో చొరబడి 16 తులాల బంగారం, 3 తులాల వెండి, రూ.3 వేల నగదు ఎత్తుకెళ్లిన ఘటన కామారెడ్డి పట్టణంలోని బృందావన్ కాలనీ లో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. పాల్వంచ మండలంభవానిపేట ప్రభుత్వ పాఠశాలలిగా పని చేస్తున్న శ్రీ రేఖ బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇంటికి తాళం వేసి దేవునిపల్లి గ్రామంలో ఉంటున్న తల్లి వద్దకు వెళ్లింది. తిరిగి గురువారం ఉదయం 6 గంటలకు ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉండడంతో ఆందోళనకు గురైంది. ఇంటి లోపలికి వెళ్లి చూడగా దుస్తులు, వస్తువులు చిందరవందరగా పడి ఉండటం, బీరువా తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్టు భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ పోలీసులు, సీసీఎస్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



# నేడు కౌంటింగ్... అభ్యర్థులలో ఉత్కంఠ?




**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12**

ఈనెల 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం గోదాంలో ఎన్నికల కౌంటింగ్ ఉదయం8 గంటల నుండి ప్రారంభమవుతుంది. ముఖ్యంగా అధికార పార్టీ కాంగ్రెస్ చెందిన అభ్యర్థులు మున్సిపల్ చైర్ పర్సన్ గా నియమితులు అవుతారని సర్వేలు చెప్తున్నాయి. కానీ మేము కూడా బరిలో ఉన్నామని బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డి అంటున్నారు. ముఖ్యంగా కామారెడ్డి మున్సిపల్ లో బిఆర్ఎస్ పార్టీ ఎన్ని స్థానాలు విజయం సాధిస్తుందో తెలియాల్సి ఉంది. మూడు పార్టీలకు కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత పార్టీ సింబల్ తో జరుగుతున్న మొట్టమొదటి స్థానిక సంస్థల ఎన్నికలు. కామారెడ్డి పట్టణంలో 49 వార్డులకు కాంగ్రెస్ పార్టీ నుంచి 49 అభ్యర్థులు, టిఆర్ఎస్ పార్టీ నుంచి 49 అభ్యర్థులు, బిజెపి పార్టీ నుండి48మంది అభ్యర్థులు, సిపిఐ నుండి 3 అభ్యర్థులు, ఎం ఐ ఎం నుండి 8 మంది అభ్యర్థులు, జనసేన పార్టీ నుంచి 7మంది అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల 89 మంది పోటీలో ఉన్నారు. మొత్తం 254 మంది అభ్యర్థుల ఎన్నికల ఫలితాలు రానున్నాయి.

# పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**కామరెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 12 భిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏ ఈ ఓ,డి ఈ పర్యవేక్షించారు. ఇందిరమ్మండ్ల నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం అందించిన 5 లక్షల రూపాయలతో నాణ్యమైన అద్భుతమైన గృహ నిర్మాణాలను చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్ల అరుణ స్వామి యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గొల్ల మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 12 భిక్కనూరు (ప్రజాజ్యోతి)**

బిక్కనూరు మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన సందర్భంగా, గ్రామ సర్పంచ్ మేకల రాములు చేతుల మీదుగా ఇంటి రిబ్బన్ కట్ చేయడం జరిగింది. పేదల సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇంటినిస్తూ, సొంత ఇంటి కలలు నెరవేర్చింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మద్ది చంద్రకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ ఎంపీపీ యాదగిరి, గ్రామ అధ్యక్షుడు యాద గౌడ్, గుడిసె రాములు, గుడిసె చిన్న యాదగిరి, కారాబర్ వెంకట్, కార్యదర్శి సుమీద రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# 15వ ఫైనాన్స్ నిధుల విడుదలలో తీవ్ర జాప్యం

## కామారెడ్డి జిల్లాపై వివక్ష ఎందుకు?
## క్యాసంపల్లి సర్పంచ్ అడప శ్యామ్

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

కామారెడ్డి / క్యాసంపల్లి :గ్రామ పంచాయతీలకు కీలకమైన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాకు మంజూరు కాకపోవడం అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనమని కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ తీవ్రంగా మండిపడ్డారు.

సర్పంచ్లు ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎలాంటి నిధులు విడుదల కాకపోవడం వల్ల గ్రామ పరిపాలన పూర్తిగా కుంటుపడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పక్క జిల్లాలకు 15వ ఫైనాన్స్ నిధులు విడుదలై దాదాపు నెల రోజులు పూర్తయినా, కామారెడ్డి జిల్లాకు మాత్రం నిధులు రాకపోవడం వెనుక ఎవరి నిర్లక్ష్యం ఉందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సర్పంచ్లు లేకపోయిన కాలంలోనే గ్రామస్థాయిలో వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ఇప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచ్లు బాధ్యతలు స్వీకరించినప్పటికీ నిధులు లేకపోవడం వల్ల అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, మౌలిక వసతుల వంటి అత్యవసర పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.



గ్రామ పంచాయతీల పాలన సక్రమంగా సాగాలంటే నిధులు తప్పనిసరి అని, కేవలం బాధ్యతలు అప్పగించి నిధులు ఇవ్వకుండా వదిలేయడం అన్యాయమని అడప శ్యామ్ స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లా అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని 15వ ఫైనాన్స్ నిధులతో పాటు గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఇతర అన్ని నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని గౌరవ జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నామని తెలిపారు.

కామారెడ్డి జిల్లాపై జరుగుతున్న ఈ వివక్షను ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలని, లేకపోతే గ్రామ పంచాయతీల ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులుగా గ్రామాల అభివృద్ధికి పని చేయాలంటే నిధుల విడుదలలో జాప్యం సహించేది లేదని స్పష్టమైన హెచ్చరిక చేశారు.

# బీర్మల్ తాండ లో నేటి నుండి గురుదేవ్ జాతర మహోత్సవం ప్రారంభం

## ముఖ్య అతిథిగా గురు చందన్ సింగ్ మహారాజ్

**గాంధారి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని బీర్మల్ తాండలో 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ గురుదేవ్ జాతర మహోత్సవం నేటి నుండి భక్తిశ్రద్ధలతో ప్రారంభమవుతోంది. ఈ మహోత్సవం శుక్రవారం నుండి 14వ తేదీ శనివారం వరకు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ సందర్భంగా బీర్మల్ తాండలోని గురుదేవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జండా ఆవిష్కరణతో జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నాయి.జాతరకు ముఖ్య అతిథిగా గురు చందన్ సింగ్ మహారాజ్ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు హాజరుకానున్నారు. ఆయన భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించి ఆశీర్వదించనున్నారు. శనివారం ప్రధాన జాతర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదే రోజున అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం నిజామాబాద్ నుంచి బీర్మల్ తాండ, గాంధారి వరకు బస్సు సౌకర్యం



కల్పించినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు.మండలం మరియు పరిసర గ్రామాలు, తాండాల నుండి భక్తులు, లబనా నాయకులు, కారోబార్లు, యువకులు, మహిళలు, ఖేల్ కుద్ కమిటీ వాళ్లు రావాలని కోరారు.పెద్ద సంఖ్యలో హాజరై గురుదేవ్ సాత్ జీ ఆశీర్వాదం పొందాలని బీర్మల్ తాండ ప్రజలు విజ్ఞప్తి చేశారు. జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థిని ఎంపిక

**గాంధారి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)**



గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎన్. భావన సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పాఠశాలకు కీర్తిని తెచ్చింది. కామారెడ్డి జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన బాలికల కబడ్డీ సెలెక్షన్స్లో ఆమె ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో భావన పాల్గొననుందని పేర్కొన్నారు. విద్యార్థిని సాధించిన విజయంపై ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది.భావనను గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాలరాజు, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, గ్రామ ప్రజలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు

# సీఎం కప్ జిల్లా స్థాయి కోకో పోటీలో విజయం

**రామారెడ్డి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం పోసానిపేట జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినులు జిల్లాస్థాయి కప్పు కోకో పోటీలో ప్రతిభ కనబరిచి సెకండ్ ప్రైజ్ సాధించారు. పోటీల్లో క్రమశిక్షణ, జట్టు భావనతో ఆడిన బాలికలు పాఠశాలకు కీర్తి తెచ్చారు. ఈ సందర్భంగా విజేతలను గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం అభినందిస్తూ, క్రీడల్లో గ్రామ విద్యార్థులు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, గ్రామ మాజీ రైతుబంధు అధ్యక్షులు సిహెచ్ తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టంకరి రవి, గోకుల్ తండా సర్పంచ్ కేతావత్ మోహన్ తదితరులు పాల్గొని విద్యార్థినులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఇలాగే రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థినుల సాధనపై హర్షం వ్యక్తం చేసింది.



# బస్తీ దవాఖాన భవన నిర్మాణానికి భూమి పూజ



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12**

బీబీపేట మండలం లో గల యాడవరం గ్రామంలో బస్తీ దవాఖాన భవన నిర్మాణానికి డి ఈ, ఏ ఈ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గొబ్బూరి సుధారాణి మాట్లాడుతూ యాడవరం గ్రామంలో బస్తీ దవాఖాన భవన ఏర్పాటు ద్వారా గ్రామ ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది ఉండడం వలన మెరుగైన సేవలు అందుతాయని సర్పంచ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి, బాపురెడ్డి, కాంట్రాక్టర్ గోపాల్ రావు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ సబాత్ కృష్ణ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు పవిత్ర,నీలిమ,మనోహర్,అంజనేయులు లు కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి నెట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని,ఈనెల 21నుంచి మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో వీరు పాల్గొనున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి,ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# లింగంపల్లి గ్రామంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్

**సదాశివనగర్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)**

వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ సర్పంచ్ టెక్రియాల లావణ్య, రమేష్ అన్నారు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వం సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలో నీటి కొరత ఏర్పడకుండా చర్యల కోసం సింగల్ ఫేస్ మోటార్లు2, త్రీఫేస్ మోటార్లు3, పైప్లైన్ కావాలని అధికారులకు తెలియజేశామని పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈఈ భాను చందర్, సైడ్ ఇంజనీర్ కల్యాణ్, ఇంట్రాగెడ్ శ్రీధర్ రెడ్డి, నాగేష్, ఉపసర్పంచ్ ఎడ్ల గంగారం,పంచాయతీ పాలకవర్గం సభ్యులు, పి పద్మ, టీ. రమేష్, జి.జ్యోతి, జి. గంగయ్య, ఎం. నందకుమార్, వై. సౌమ్య, కె. శ్రీకాంత్ పంచాయతీ సెక్రెటరీ ప్రకాష్ గ్రామస్తులు పాల్గొన్నారు



# ఆర్టీసీ డీఎంను కలిసిన ధర్మారావుపేట సర్పంచ్ షేక్ ఉమర్

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

ఆదివారాలు, పండుగ రోజుల్లో బస్సు సౌకర్యం పునరుద్ధరణకు హామీ

కామారెడ్డి జిల్లా ధర్మారావుపేట గ్రామానికి సంబంధించి ఆర్టీసీ బస్సు సౌకర్యంపై గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం వరకు ఆదివారాల్లోనూ, పండుగ రోజుల్లోనూ ధర్మారావుపేట గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులో ఉండేదని, అయితే గత రెండు సంవత్సరాలుగా ఆదివారాలు మరియు పండుగల సమయంలో బస్సులు నిలిపివేయడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీఎం దృష్టికి తీసుకెళ్లారు.

దీనికి స్పందించిన ఆర్టీసీ డిపో మేనేజర్ మాట్లాడుతూ, ఇకపై ఆదివారాల్లోనూ పండుగ వేళల్లోనూ ధర్మారావుపేట గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఇప్పటివరకు గ్రామానికి రోజు ఏ విధంగా నడుస్తుండేనో ఇకపై అధే విధాంగా నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆర్టీసీ డీఎం హామీతో ధర్మారావుపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు పై. అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కాతీస్తా అని హామీ ఇవ్వడం



జరిగింది ఈ నిర్ణయంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు ప్రయాణ ఇబ్బందుల నుంచి విముక్తి పొందుతారని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల తరపున సమస్యను పరిష్కరించిన సర్పంచ్ షేక్ ఉమర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు

## గోపాల్ పెట్ ఉపసర్పంచ్ పై బిఆర్ఎస్ నాయకుల పిర్యాదు



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి):**

గోపాల్ పెట్ గ్రామా ఉపసర్పంచ్ పై గురువారం బిఆర్ఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు.బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసి నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలించిన విషయం విదితమే.మాజీ ఎమ్మెల్యే మనోభావాలను దెబ్బతీసే విధంగా గోపాల్ పేట్ న్యూ జీపీ వాట్సాప్ గ్రూప్ లో గోపాల్ పేట్ ఉపసర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు గులాం హుస్సేన్ అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేశాడని,మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అతడిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య ఆధ్వర్యంలో ఎస్ హెచ్ఓ మనోహర్ రావుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**రామారెడ్డి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామంలో వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం మృతి చెందిన బాధిత కుటుంబం ముసలిగల్ల లింగం కుటుంబానికి 25 కిలోల బియ్యం,3000/- రూపాయిల ఆర్థిక సహాయం, నిత్య అవసర సరుకులు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వివేకానంద ట్రస్ట్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ట్రస్ట్ ప్రారంభం నుండి ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తూ చాలా మంది యువతకి ఈ ట్రస్ట్ ఆదర్శంగా నిలుస్తుంది. మునుముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయడం జరుగుతుందని వివేకానంద ట్రస్టు సభ్యులు తెలిపారు.



## రాష్ట్ర స్థాయి సీఎం కప్‌కు పేట్ సంగం విద్యార్థిని ఉష ఎంపిక



**గాంధారి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పేట్ సంగం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన క్రీడాకారిణి ఉష రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన ఎంపిక పోటీల్లో ఉష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిందన్నారు. క్రీడల్లో ఆసక్తి, క్రమశిక్షణతో కృషి చేస్తూ పాఠశాలకు గౌరవం తీసుకురావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఉష రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు అందించారు.

## ఆదర్శ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రూ. 20 వేల విలువ గల సౌండ్ సిస్టంను వితరణ చేసారు.ఈ సందర్భంగా గురువారం ఈ సౌండ్ సిస్టమ్‌ను ప్రిన్సిపాల్ రాంప్రసాద్ కు అందజేశారు.పాఠశాల అవసరానికి ఉపయోగపడే సౌండ్ సిస్టమ్ వితరణ చేసిన విద్యార్థుల కృషికి ప్రిన్సిపాల్ రాంప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఇది సంస్థలో సహ-పాఠ్య కార్యకలాపాలను నిర్వహించడంలో చాలా సహాయపడుతుందని అన్నారు.రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అందరు ఉత్తీర్ణత సాధించాలని, భవిష్యత్ లో చేసే ప్రయత్నాలన్నింటిలో విజయం సాధించాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.



## జువ్వడికి చెందిన వ్యవసాయ కూలీ విద్యుత్ షాక్‌తో మృతి



**గాంధారి ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి)**

భిక్కనూర్ శివారులో విద్యుత్ షాక్‌తో వ్యవసాయ కూలీ మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారి మండలం జువ్వడి గ్రామానికి చెందిన భూమయ్య (60) కొంతకాలంగా భిక్కనూర్ శివారులో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. గురువారం ప్రమాదవశాత్తు పొలంలో పడిన విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## జాతీయ సైన్స్ ఫెయిర్ కి కల్వరాల్ విద్యార్థుల ఎంపిక




**సదాశివనగర్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)**

అగస్త్య ఫౌండేషన్ నిర్వహించిన "జిజ్ఞాస సైన్స్ టాలెంట్ సర్చ్" లో భాగంగా సదాశివనగర్ మండలం కల్వరాల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రసన్న మరియు స్నేహలు, శైలజ మార్గదర్శకత్వంలో జాతీయస్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 17,18 తేదీలలో జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్ (పూణే మహారాష్ట్రలో) లో పాల్గొనడానికి అవసరమైన ట్రైన్ టికెట్లతో పాటు 6000/- రూ॥ల ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు రాజేందర్ మరియు పూర్ణ రావు అందించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులను డి ఈ ఓ. రాజు, ఎంఈఓ యోసెఫ్, డీఎస్ఓ సిద్ధిరాంరెడ్డి, గ్రామ సర్పంచ్ నరేందర్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, వార్డు సభ్యులు, వీడీసీ చైర్మన్ జెకె. రాజిరెడ్డి, మాజీ వీడీసీ చైర్మన్ కుంట రాజిరెడ్డి, కోశాధికారి గుర్రపు రాజులు, నోముల రూపేందర్ రెడ్డి మరియు తల్లిదండ్రులు , గ్రామస్తులు , విద్యార్థులను అభినందించారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్ డీఈ పరిశీలన

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి12**

నిజాంసాగర్ మండలం మంగ్లూర్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ డీఈ గోపాల్ సమగ్రంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులు కొనసాగుతున్నాయా అనే దానిపై ఆరా తీశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందజేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్మల రాజు, పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీతో పాటు గ్రామానికి చెందిన భూమయ్య, హన్మండ్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# ఐక్య పోరాటాలతో కేంద్ర కార్మిక--రైతు--ప్రజా వ్యతిరేక విధానాలను త్రిప్పికొడదాం

**టియుసిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ఆర్. రమేష్ పిలుపు**



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 12 (ప్రజా జ్యోతి)**

సిరికొండలో జాతీయ సార్వత్రిక సమ్మె విజయవంతంనాలుగు లేబర్ కోడ్స్ ప్రతుల దగ్ధంసిరికొండ మండలంలో జాతీయ సార్వత్రిక సమ్మె సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తెలంగాణ చౌరస్తా వద్ద రాస్తారోఖో చేపట్టారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ప్రతులను దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ఆర్. రమేష్ మాట్లాడుతూ దేశాన్ని నిలబెట్టేది కార్మికుడి చెమట, రైతు శ్రమ, ప్రజల కష్టమేనని పేర్కొన్నారు. అయితే కేంద్రం అమలు చేస్తున్న విధానాలు శ్రమజీవుల పక్షాన కాకుండా కార్పొరేట్ గుత్తాధిపతుల ప్రయోజనాలకే అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. శతాబ్దాల కార్మిక పోరాటాల ఫలితంగా సాధించిన శ్రామిక చట్టాలను ఒక్క కలంతో రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ రూపంలో కార్మిక హక్కులను కుదించే చర్యలు చేపట్టారని ఆరోపించారు.

"సంస్కరణలు" పేరుతో సమ్మె హక్కుపై పరిమితులు, సంఘాల ఏర్పాటు హక్కుపై అడ్డంకులు, పని గంటల పెంపు, భద్రతా ప్రమాణాల సడలింపు వంటి మార్పులు తీసుకురావడం కార్మికుల హక్కుల నిర్మూలనకే దారితీస్తుందని అన్నారు. పీఎఫ్, ఈపీఎఫ్, గ్రాట్యుటీ, బోనస్ వంటి హక్కులు నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని, కాంట్రాక్టు--ఔట్‌సోర్సింగ్ విధానాలతో శాశ్వత ఉద్యోగాలు కనుమరుగవుతున్నాయని పేర్కొన్నారు.

రైతాంగంపై కూడా కార్పొరేట్ అనుకూల విధానాలు మళ్లీ అమలవుతున్నాయని, విత్తన చట్ట సవరణలు, విద్యుత్ సవరణ బిల్లులు రైతులపై అదనపు భారం మోపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల విక్రయం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి చర్యలు దేశ సంపదను కొద్దిమంది కంపెనీల చేతుల్లో కేంద్రీకరించే ప్రయత్నమని విమర్శించారు.

నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, విత్తన చట్ట సవరణ ఉపసంహరణ, ఎంజీఎన్ఆర్ఈజీఏ బలోపేతం, కనీస వేతనం రూ. 26,000 అమలు, కాంట్రాక్టు--ఔట్‌సోర్సింగ్ కార్మికుల నియమితీకరణ, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు, సంక్షేమ బోర్డుల నిధుల రక్షణ వంటి డిమాండ్లు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, ప్రజలు ఐక్యంగా పోరాడితేనే ఈ విధానాలను త్రిప్పికొట్టగలమని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయకార్యదర్శి ఎం. అనిస్, నాయకులు కె. రాజన్న, ఎస్. లింగం, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, జి. సాయరెడ్డి, మండల నాయకులు ఇ. రమేష్, జె. బాల్ రెడ్డి, కె. ఆశిస్, బి. సర్పంచ్, జి. బాబురావు, ఎల్. గోపి, ఎస్.కె. రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో అవమానం -- కోర్టు కఠిన చర్య

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12**

కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన ఘటనలో హాసన్‌పల్లికి చెందిన సంగమేశ్వర్ గౌడ్, ప్రవీణ్, భద్రయ్యలకు నిజామాబాద్ ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక కోర్టు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధించింది. ఈ ఘటనకు సంబంధించి 2021లో బాధితుడు కేతావత్ పరుశురాం పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. సాక్ష్యాధారాలు సేకరించి అభియోగ పత్రాన్ని కోర్టులో దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితులపై అభియోగాలు రుజువైనట్లు గుర్తించిన కోర్టు శిక్ష ఖరారు చేసింది. కేసు దర్యాప్తును సమర్థవంతంగా పూర్తి చేసిన అధికారులను ఎస్పీ రాజేశ్ చంద్ర అభినందించారు. చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# సిరికొండలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి జన్మదిన వేడుకలు



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రం తెలంగాణ చౌరస్తాలో ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి జన్మదినాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు భాకారం రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాకారం రవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వద్ద సన్నిహితంగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు భూపతి రెడ్డేనని అన్నారు. ఆయన నాయకత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా నాయకులు పరస్పరం మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందూరి చంద్రశేఖర్ టిఆర్ఎస్ తో ములకతాయి కాంగ్రెస్ పార్టీకి బద్నాం చేస్తున్నారు

**కాంగ్రెస్ పార్టీకి భూస్థాపితం చేయడం ఆయన లక్ష్యం**

**ఖబర్దార్ ఇందూరి చంద్రశేఖర్ నీ వైఖరి మార్చుకో**

**అస్తమానం కాసుల బాలరాజుకు బద్నాం చేయడమే కంకణం కట్టుకున్నావు**

**చంద్రశేఖర్ అనే వ్యక్తికి ఆర్థికంగా, పదవుల పరంగా ,టికెట్ పరంగా ఎన్నో విధాలుగా సహకరించిన బాలరాజ్ అన్న పై నిందలు వేసే సంస్కృతిని మార్చుకో**

**బాలరాజ్ అన్నకు రౌడీషీటర్ అని చెప్పేవారికి గట్టి గుణపాఠం చెప్తాం మేము అస్సలు వదలబోము**



**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని బద్నాం చేస్తూ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడానికి టీఆర్ఎస్ పార్టీతో ములకత అయినా ఇందూరు చంద్రశేఖర్ ,నీ వైఖరి మార్చుకో ,లేని పక్షంలో నీకు, నీ వెనుక ఉన్న వారికి తగిన గుణపాఠం చెప్తాం ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ పార్టీ రుద్రూరు మండల్ నాయకులు హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు కూడా మాట్లాడుతూ మైనార్టీలకు బాలరాజు అన్న వ్యతిరేకం కాదని, మైనార్టీల శ్రేయస్ కోసం అహర్నిశలు కృషి చేసే ఏకైక వ్యక్తి బాలరాజ్ అన్న అని మైనార్టీ సోదరులు అన్నారు. బాలరాజ్ అన్నకు రౌడీ సీట్ అంటూ సంబోధించే వారిని వదలబోమని అన్నారు. కాసుల బాలరాజు అన్నా ఇందూరు చంద్రశేఖర్ కు ఎన్నో పదవులు ఇవ్వడం జరిగిందని టికెట్ ఇవ్వడం జరిగిందని ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని ,ఎన్నో విధాలుగా సహకరించిన బాలరాజు అన్నపై అస్తమానం బద్నాం చేసే చంద్రశేఖర్ నీ వైఖరి మార్చుకో లేని పక్షంలో నిన్ను వదలబోమని హెచ్చరికలు చేశారు. బాన్సువాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరనీయకుండా చూస్తున్నది ఇందూరు చంద్రశేఖర్ ఆయన వెనుక ఉన్న వారు కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల ప్రచారం ముగిసినప్పుడు రాత్రి బాన్సువాడలో ఇందూరు చంద్రశేఖర్ కు ఏమి పని అని, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో ములాఖత్ ఐ ఐదో వార్డులో పోటీ చేస్తున్న ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు సతీమణి విజయమ్మ ను ఓడ కొట్టడానికి డబ్బుల పంపిణీ కోసం చంద్రశేఖర్ వెళ్లడం జరిగిందని, ఇలాంటి నీచ బుద్ధి ఉన్న చంద్రశేఖర్ కు తగిన గుణపాఠం చెప్పడం జరిగిందని అంతేకానీ ఎలాంటి దాడులు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం,డి కుసురు అహమ్మద్, నడిపింటి నగేష్ ,తోట అరుణ్ కుమార్, సర్పంచ్ కొండలవాడి శంకర్, వార్డ్ సభ్యులు ఇమ్రాన్, తదితరులు ఉన్నారు.

# ఇందూరు చంద్రశేఖర్ను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

బాన్సువాడ నియోజకవర్గం లోని పోతంగల్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగినది, మా నాయకుడు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పై అనుచిత వాక్యాలు చేసిన రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ పై తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు .ఇందూరు చంద్రశేఖర్ మా నాయకుడు కాసుల బాలరాజు లేకుంటే నీ రాజకీయ జీవితమే లేదు, నీకు అన్ని విధాలుగా నీ రాజకీయం చేయడానికి సహకరించిన మా నాయకుడు కాసుల బాలరాజు పైన లేనిపోని అబద్ధాలు సృష్టించి మాట్లాడడం తప్పు, నీవు బాన్సువాడ నియోజకవర్గంలోని మున్సిపాలిటీ ఎలక్షన్లో బి,ఆర్,ఎస్ గెలుపు కోసం టిఆర్ఎస్ నేతలతో చేతులు కలిపి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేశావు. నువ్వు ఒక నాయకుడివేనా కొంచెమైనా బుద్ధి ఉందా నీకు మూడుసార్లు సర్పంచ్ అని చెప్పుకుంటాం మా నాయకుడు చేస్తేనే అయినావు అలాంటి నీవు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తావ,కాంగ్రెస్ పార్టీకి విరుద్ధంగా మున్సిపాలిటీ ఎలక్షన్లో టిఆర్ఎస్ నేతలతో చేతులు కలిపిన ఎందరు చంద్రశేఖర్ అని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ కలిసి ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఇందూర్ శేఖర్ నీ వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నాం అని అన్నారు



# కామధేను జూనియర్ కళాశాలలో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 12 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని కామధేను జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోల్ పార్టీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జ్ఞాపకాలతో నిండిన వీడ్కోలు కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. కళాశాల ప్రాంగణం అలంకరణలతో కళకళలాడగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పుప్పల లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివితే తప్పకుండా విజయాన్ని సాధిస్తారని సూచించారు. కాలేజీలో అలవర్చుకున్న క్రమశిక్షణ, విలువలు, గురువుల మార్గదర్శనం భవిష్యత్‌లో వారికి బలమైన పునాది అవుతాయని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే పట్టుదల, సమయపాలన, నిరంతర సాధన అవసరమని చెప్పారు. అధ్యాపకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉన్నత విద్యలోనూ, వృత్తి జీవితంలోనూ మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జ్ఞాపికలు అందజేసి విద్యార్థులను అభినందించారు.

కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లింబాద్రి, ప్రతిభ పాఠశాల కరస్పాండెంట్ హరీష్, వాల్మీకి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, వినోదాత్మక కార్యక్రమాలతో వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. చివరగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు.



## గోవిందరావు పటేల్ ఆయన అనుచరులు కావాలని అరాచకాలు సృష్టిస్తున్నారు

**ఓటమిని జీర్ణించుకోలేకనే గ్రామంలో అశాంతిత వాతావరణ నెలకొల్పుతున్నారు**
**గ్రామపంచాయతీ కార్యాలయంలో కుర్చీ మీద కూర్చుని వివక్ష చూపుతూ ప్రజలపై దౌర్జన్యం చూపించారు**
**అదేమిటని ప్రశ్నించినచో దాడులు చేశారు**
**ఒకరి మెడలో బంగారం పోయింది చెయ్యి ఫ్రాక్చర్ అయింది**
**ఏళ్ల నుంచి గ్రామంలో పెత్తనం చెలాయించాడు గోవిందరావు పటేల్ ఇకపై చాలా ఇస్తామంటే మేము ఊరుకోం**
**గోవిందరావు పటేల్ దొర పాలనకు స్వస్తి చెబుతాం**
**ప్రజాస్వామ్యంలో మీ అరాచకాలు ఏమిటి మీ పెత్తనం ఏమిటి అని తిరగబడ్డ జనం**





**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

తమ గ్రామంలో ఏళ్ల నుంచి అరాచకాలు సృష్టిస్తూ దొరపాలనకు అలవాటు పడి, పెత్తనం చెలాయిస్తున్న గోవిందరావు పటేల్ ఓటమిని జీవించుకోలేకనే గ్రామంలో ఆ శాంతియుత వాతావరణం నెలకొల్పుతున్నారని, గెలిచిన వారిపై రౌడీ ఇజం, గుండాయిజం చలాయిస్తూ ఏదో ఒక సాకుతో గొడవలు చేస్తూ, అశాంతిత వాతావరణ రాయకూరు గ్రామంలో నెలకొల్పుతున్నారు అంటూ గ్రామ సర్పంచ్ పెంట గంగమ్మ శ్రీవారు గంగారం అదేవిధంగా ,ఉపసర్పంచ్ తాడ్కొల్ అర్చన శ్రీవారు అనిల్ పటేల్, నరేష్, కురుమ గంగారం తోపాటు పాలకవర్గం ,ప్రజలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం రాయ్కూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫస్ట్ సారి జరిగిన గ్రామసభలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది, ఈ ఘర్షణ తారస్థాయికి చేరుకొని ఒకరిపై ఒకరు రుద్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు, ఈ సందర్భంగా గెలిచినా పాలకవర్గం వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ సభ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభం అయిందని గ్రామస్తులు హాజరై గ్రామ సభ మొదలయ్యే సమయంలో ప్రజలందరికీ ఇబ్బంది కలకుండా పట్టాలు వేసి కింద కూర్చుండబెట్టి సమావేశం ప్రారంభానికి సన్నద్ధం అయిన తరుణంలో, గోవిందరావు పటేల్ ఆయన అనుచరులు వచ్చి కుర్చీ మీద కూర్చోవడం జరిగిందని అన్నారు, కొంతమంది ప్రజలు కింద కూర్చుని ఉండగా వారు కుర్చీలో కూర్చుండడం సరిగా ఉండబోదని గ్రామ పౌరులు కురుమ గంగారం తో పాటు నరేష్ ఇతర వ్యక్తులు గ్రామ ప్రజలు కింద కూర్చున్నారని, మీరు కుర్చీలో కూర్చుంటే ప్రజలకు అవమానం జరుగుతుందని అందరితోపాటు కింద కూర్చొని ఉంటే ప్రజలకు గౌరవం ఇచ్చినట్టు అవుతుందని అనడంతో, ఈ విషయాన్ని జీవించుకోలేక గోవిందరావు పటేల్ ఆయన అనుచరులు నరేష్ తో పాటు కురుమ గంగారం పై దాడి చేశారని అడ్డొచ్చిన ప్రతి ఒక్కరి మై రౌడీయిజం చేస్తూ దాడులకు యత్నం చేశారని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకో లేకనే తమపై కావాలని ఏదో ఒక కుంటి సాకులు చెబుతూ వివక్ష చూపుతున్నారని కక్ష సాధింపులు భాగంగా కావాలని రాద్ధాంతం చేస్తూ గ్రామంలో అశాంతిత వాతావరణం నెలకొల్పుతున్నారని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి దశలో కొనసాగించడానికి ప్రయత్నం చేస్తే అభివృద్ధిని అడ్డుకుంటూ ఆటంకంగా మారుతున్నారని ప్రజలకు అన్యాయం చేయడంలో కారకులు అవుతున్నారని అన్నారు. మొట్టమొదటిసారిగా జరిగే గ్రామసభను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని వారు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రతిసారి ఏదో ఒక సాకుతో గొడవలు సృష్టిస్తున్నారని తెలిపారు. వారు చేసిన దాడిలో నరేష్ అనే వ్యక్తి చెయ్యి ఫ్రాక్చర్ అయిందని ఆయన మెడలో ఉన్న బంగారం పోయిందని తెలిపారు. గెలిచిన పాలకవర్గం తో పాటు మాకు మద్దతుగా ఉన్న వారిపై వివక్ష చూపడమే కాకుండా కక్ష సాధింపులు చేస్తూ రౌడీయిజం చేస్తూ తమకు బతకనీయకుండా హరాస్మెంట్ చేస్తున్నారని అన్నారు. తమకు న్యాయం కావాలంటూ రుద్రూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినమని అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవోకు సమస్యను విన్నవించి ఎంపిడిఓ కు కలిసి సమస్యను విన్నవించడం జరిగిందని అనంతరం గ్రామసభలో గ్రామ ప్రజలకు ఆటంకం కల్పించే విధంగా గ్రామసభను అడ్డుకుని గొడవలు సృష్టించిన గోవిందరావు పటేల్ ఆయన అనుచరులపై చర్యలు తీసుకోవాలని నిరసన చేసినట్లు తెలిపారు. వారి వల్ల మాకు ప్రాణహాని ఉందని మాకు రక్షణ కావాలని తెలిపారు. గ్రామ పాలన సరిగా కొనసాగనీయకుండా గ్రామ అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని గ్రామానికి, ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరడం జరిగింది.

## నిహారిక చిల్డ్రన్ స్పెషల్ వారి సౌజన్యంతో రామడుగు లో ఉచిత పరీక్షలు, మందులు




**ధర్పల్లి :ఫిబ్రవరి/ 12 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ రామడుగు ప్రాజెక్టులో గ్రామ సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో నిహారిక చిల్డ్రన్ హాస్పిటల్ ధర్పల్లి వారి సౌజన్యంతో పిల్లల వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచితంగా నిర్వహించడం జరిగింది పిల్లల వైద్య సౌకర్యం ధర్పల్లిలో నూతనంగా కల్పించారు చిన్న పిల్లలకు ఏమైనా జబ్బులు వస్తే నిజామాబాద్ వెళ్లి రావాల్సిన పని లేకుండా ప్రజలకు ఏర్పాటు చేయడం జరిగింది అదే నిహారిక పిల్లల హాస్పిటల్ ఇందులో ఉచిత శిబిరం నిర్వహించారు. డాక్టర్ నిహారిక నూట మూడు మంది పిల్లలను పరీక్షించి వారికి కావలసిన మందులను కూడ హాస్పిటల్ తరపున ఉచితంగా ఇవ్వడం జరిగింది ఇందుకు సహకరించిన సర్పంచ్ రమేష్ మరియు కార్యవర్గం రాజకీయ నాయకులకు హాస్పిటల్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామడుగు సర్పంచ్ మరియు కార్యవర్గ సభ్యులు ప్రజలు ప్రతినిధులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

రెంజల్, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి మాట్లాడుతూ గ్రామంలో ని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణల భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలోని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల పథకం సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇందిరా రెడ్డి, సాయగౌడ్, శ్రీనివాస్, రవి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## మేము దాడులు చెయ్యలేదు వారే మాపై దాడులు చేశారు

**గ్రామంలో చాటింపు వేయలేదు, గ్రామసభ పెట్టారు**
**గ్రామస్తులు హాజరుకాకుండానే గ్రామసభ మొదలుపెట్టారు**
**గతంలో జరిగిన అవినీతి అక్రమాలు బయట తీస్తామని భయపడి రాద్ధాంతం చేస్తున్నారు**
**గొడవలు సృష్టిస్తున్నారు**
**అవినీతి అక్రమాల చిట్టా బయటపడనీయకుండా సమస్యను పక్కదోవ పట్టిస్తూ అరాచకాలు సృష్టిస్తూ రౌడీయిజం చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు**

బోధన్ ఆర్సి ప్రజా జ్యోతి

తాము ఎవ్వరిపై దాడులు చేయలేదని రౌడీయిజం కూడా చేయలేదని, తమపై కావాలని నిందలు వేస్తున్నారని గోవిందరావు పటేల్ , ఈశ్వర్ తో పాటు వినోద్ తదితరులు, కొంతమంది అన్నారు. గ్రామసభ ఉన్న విషయము గ్రామ ప్రజలకు ఎవరికీ చెప్పలేదని, గ్రామసభ ఉందన్న విషయం ఒకరోజు ముందు చెప్పాలని, దండోరా వేయాలని అలా చేయనికుండా ఉదయం 10 గంటలకు చెప్పి అప్పటికి అప్పుడే గ్రామ సభ ఏర్పాటు చేస్తే గ్రామ ప్రజలకు ఎలా తెలుస్తుందని వారు తెలిపారు, గ్రామసభలో ప్రజలు హాజరుకాకముందే గ్రామసభ మొదలుపెట్టడం ఏమిటి అని వారు ప్రశ్నించినట్టు తెలిపారు, గతంలో ఈ పాలకవర్గంలో ఉన్న కొంతమంది అవినీతి అక్రమాల ఆరోపణలు బాగానే ఉన్నాయని అవి ఎక్కడ బయట పెడతారు అని భయంతో సమస్యను పక్కదోవ పట్టించి , దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రామ సభ మొదలైనప్పుడు గోవిందరావు అను నేను లక్ష్మయ్య అను ఇరువురు కలిసి కుర్చీలో కూర్చోడం జరిగిందని అన్నారు, తమకు మోకాళ్ళ నొప్పులు ఇతర సమస్యలు ఉండడం వల్ల కింద కూర్చొలేని పరిస్థితి ఉంది కావున తాము కుర్చీ మీద కూర్చోడం జరిగిందని అన్నారు, తాము కుర్చీలో కూర్చున్న విషయాన్ని జీర్ణించుకోలేక కుర్మా గంగారం అనే వ్యక్తి తమపై దౌర్జన్యం చేసి కింద కూర్చోవాలని రౌడీయిజం చేయడం జరిగిందని వినకపోతే దాడులు చేయడానికి వచ్చారు అని పేర్కొన్నారు, ఆయనతోపాటు నరేష్ సైతం తమపై దాడులు చేయడం జరిగిందని వారితో పాటు కొంతమంది వచ్చి దాడులకు ఎత్నాలు చేసి తమల్ని గాయపరచడం జరిగిందని, రక్తపు మడుగులతో తాము ఇబ్బంది పాలు అయ్యామని తమపై దాడులు చేసి తిరిగి తామే దాడులు చేశామని అబద్ధం చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు తీరు మార్చుకోవాలని తెలిపారు. గ్రామ సభ నిర్వహించినప్పుడు ఒకరోజు ముందు చెప్పాలని గ్రామసభలో కుర్చీలు వేస్తే అందరికీ వేయాలని టెంటు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఈ విషయం చెప్పబోతే తమపై రౌడీయిజం చేసి దాడులు చేశారని అన్నారు. గ్రామ సభ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తే గ్రామస్తులంతా పట్టబోరని బయట టెంటు వేసి కుర్చీలు వేసి గ్రామసభ నిర్వహిస్తే బాగుంటుందని చెప్పినందుకే తమపై దాడులు చేశారు అని అన్నారు. బోధన్ తో పాటు బాన్సువాడ పట్టణంలో మునిసిపల్ ఎన్నికలు ఉన్నందున మండల స్థాయి అధికారులు బుధవారం గ్రామసభ పెట్టొద్దని చెప్పినప్పటికీ గ్రామసభ కావాల నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అయితే ఇక్కడ ఎన్నికలు లేనప్పుడు గ్రామసభ నిర్వహిస్తే తమకేమీ అభ్యంతరం లేదని అయితే గ్రామసభ విషయం గ్రామస్తులకు ముందస్తుగా తెలియజేయకపోవడం దారుణం అని అన్నారు. మాకు తీవ్ర గాయాలు కావడం జరిగిందని అయితే తాము రుద్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినామని తమకు వారి వల్ల ప్రాణహాని ఉందని ,తమకు రక్షణ కల్పించాలని కోరటం జరిగింది. కావాలని గ్రామంలో అశాంతిత వాతావరణం నెలకొల్తున్నారని అన్నారు. చీటికిమాటికి తమతో గొడవలు పడుతూ గ్రామ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారని అన్నారు ,నరేష్ అనే వ్యక్తి ఓటమి జీర్ణించుకోలేకనే తమపై కక్ష సాధింపులు చేస్తున్నారని అన్నారు. తమకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తో ఏమి విభేదాలు లేవని కొంతమంది చేయడం వల్ల అశాంతిత వాతావరణం నెలకొంటుందని అన్నారు.



# కౌంటింగ్ కేంద్రాల వద్ద నిబంధనలు కచ్చితంగా పాటించాలి

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
## 163 బీఎన్ఎస్ఎస్ చట్టం అమలు
## ఎన్నికల నియమాలు తప్పనిసరి : పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 12 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు––2026 రెండో సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు కింది కేంద్రాలలో కౌంటింగ్ ఏర్పాట్లు చేశారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ (బాలురు), నిజామాబాద్విజయమేరి హైస్కూల్, బోధన్ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పిప్రి రోడ్, ఆర్మూర్ప్రభుత్వ జూనియర్ కళాశాల, భీమ్‌గల్

అలాగే మేయర్, చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ 16-02-2026న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రజాశాంతి, భద్రత దృష్ట్యా నిజామాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ చట్టం మరియు 163 బీఎన్ఎస్ఎస్ చట్టంలోని సెక్షన్ 22(1)(డి––ఎఫ్), 22(2)(ఎ––ఇ), 22(3) కింద ప్రత్యేక నిషేధాజ్ఞలు జారీ చేసినట్లు తెలిపారు. ఇవి 13-02-2026 ఉదయం 6 గంటల నుండి 17-02-2026 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటాయి.

ముఖ్య నిబంధనలు

కౌంటింగ్ కేంద్రాల నుంచి 5 కి.మీ. పరిధిలో ఐదుగురికి పైగా గుమిగూడరాదు.




ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, పటాకులు పూర్తిగా నిషేధం.

ప్రజా రహదారులపై శాంతిభద్రతలకు భంగం కలిగించే గుమికూడింపులు నిషేధం.

ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదు.

మతపరమైన వైరం రెచ్చగొట్టే ఫ్లెక్సీలు, ప్లకార్డులు, చిహ్నాలు ప్రదర్శన నిషేధం.

కౌంటింగ్ కేంద్రం నుంచి 1 కి.మీ. పరిధిలో జెండాలు, లాఠీలు, ఆయుధాలు తీసుకెళ్లరాదు.

షామియానాలు, పందళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు నిషేధం.

మైకులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, హారన్ వినియోగం ముందస్తు అనుమతి లేకుండా నిషేధం.

సంగీతం, ప్రసంగాల ప్రసారం నిషేధించబడింది.

విధుల్లో ఉన్న పోలీసులు (హోం గార్డులు, ఎస్పీవోలు సహా), సైనిక/పారా సైనిక సిబ్బంది, ఎన్నికల అధికారులు మాత్రమే మినహాయింపుకు పాత్రులు.

ఈ ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియాలంటే ప్రతి ఒక్కరూ నియమాలను కచ్చితంగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మెండోరా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉద్యోగుల ఆరోగ్య పరీక్షలు



**మెండోరా: ఫిబ్రవరి/ 12 ( ప్రజా జ్యోతి)**

మెండోరా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం నిమ్స్ ఫిజియోథెరపీ వైద్యులు రాంజీ గోవింద్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సా సేవలు అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, శరీర నొప్పులు, కండరాల సమస్యలు, తలనొప్పి నడుము నొప్పి, మెడ నొప్పి , మోకాలు నొప్పి వంటి సమస్యలకు ఫిజియోథెరపీ చికిత్స మరియు అవసరమైన సూచనలు అందించారు.

ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పొందడంతో పాటు, నిమ్స్ నిపుణుల నుండి ప్రత్యక్షంగా వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీఓ ,సూపర్ ఇంటెండెంట్ , కార్యదర్శులు,ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ వర్సిటీ ప్రధాన క్యాంపస్‌లో ఇంజనీరింగ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు కొనసాగుతున్నాయి



**నిజామాబాద్ రూరల్: ఆగస్టు, 12 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్‌లో ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సెమిస్టర్ ( సి ఎస్ సి డ ఆల్) పరీక్షలు కొనసాగుతున్నాయి. రెండో రోజు పరీక్షల సందర్భంగా యూనివర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్, పరీక్షల నియంత్రణ అధికారి కె. సంపత్ కుమార్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, పర్యవేక్షణ విధానం, ప్రశాంత వాతావరణంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎటువంటి అంతరాయం లేకుండా పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని తెలిపారు.

ఈ రోజు నిర్వహించిన పరీక్షకు నమోదైన 71 మంది విద్యార్థులలో 71 మంది హాజరై 100 శాతం హాజరు నమోదైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ వెల్లడించారు.

# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. రక్తదాన శిబిరాలు.. సేవా కార్యక్రమాలు



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 12 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిచ్పల్లి మండల కేంద్రంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పలువురు కార్యకర్తలు రక్తదానం చేశారు.

ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ, తనపై ఉన్న అభిమానంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం సుమారు రూ.300 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోనే రూరల్ నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూలసని శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మెట్టు సాంసన్, ధర్మ గౌడ్, డాక్టర్ షాదుల్లా, మాజీ ఎంపీపీ చిన్నోళ్ల నరసయ్య, డిచ్పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గొట్టిపాటి వాసు, సర్పంచులు కోట్ల భాస్కర్, ఖర్జూరం కిరణ్, ఎడ్ల ప్రవళిక వినోద్, తేనేటి హేమలత లక్ష్మణ్, సుదం శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఖాదర్ బాబా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 12 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసానికి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాటిపల్లి నరేందర్ రెడ్డి, ముప్పా గంగారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, తార చందు నాయక్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి తదితరులు హాజరై ఎమ్మెల్యేను అభినందించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాసేవలో ముందుండి పనిచేస్తున్న భూపతి రెడ్డి మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవలందించాలని శుభాకాంక్షలు తెలిపారు.



# అన్నదాన కార్యక్రమం చేసిన ఐకెపి సిసి అడెల్లి రవి

**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి.**

మెండోరా గ్రామ శివారులోని సాయిబాబా మందిరంలో గురువారం కొనసాంద్రం ఐకెపి సిసి అడెల్లి రవి,సంధ్య దంపతులు ఆలయంలో బాబాకు అభిషేకాలు, అర్చనలు

పూజా కార్యక్రమాలు చేసి అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని. అన్నప్రసాదాలు స్వీకరించి బాబాను దర్శించుకున్నారు,ఈ సందర్భంగా బాబా ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో కిటకిటలాడాయి.

అన్నదాన కార్యక్రమంలో భక్తులు,పాల్గొని సేవా కార్యక్రమానికి సహకరించారు.

